నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి
గురువారం 30 నవంబరు 2023 | పేజీలు 8

## అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌కు..
# సర్వం సిద్ధం

- జిల్లాలో 838 పోలింగ్ కేంద్రాలు సిద్ధం
- రంగంలో 42 మంది అభ్యర్థులు
- మొత్తం ఓటర్లు 7,07,698

**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో నేడు పోలింగ్ జరనుంది. ఉమ్మడి పాలమూరు జిల్లా వ్యాప్తంగా 14 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఎన్నికలు జరగాల్సి ఉంది. ఈ నేపథ్యంలోనే మహబూబ్‌నగర్ జిల్లాలోని దేవరకద్ర, జడ్చర్ల, మహబూబ్‌నగర్ నియోజకవర్గాలకు ఎన్నికల కోసం అధికార యంత్రాంగం పోలింగ్ ఏర్పాట్లు సిద్ధం చేసింది. మహబూబ్‌నగర్ జిల్లాకు నియమితులైన ఎన్నికల పరిశీలకులతో పాటు జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి కలెక్టర్ జి. రవి నాయక్ ఆధ్వర్యంలో మహబూబ్‌నగర్ జిల్లాలో పోలింగ్ ఏర్పాట్లు పూర్తిచేశారు. అసెంబ్లి ఎన్నికల్లో పోటీచేసేందుకు 52 మంది అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేయగా, తిరస్కరణ, ఉపసంహరణ తర్వాత మొత్తం 42 మంది అభ్యర్థులు రంగంలో ఉన్నారు. దేవరకద్ర, మహబూబ్‌నగర్, జడ్చర్ల నియోజకవర్గాలలో కలిపి 838 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. జిల్లా వ్యాప్తంగా పురుష, మహిళ ఓటర్లు కలిపి మొత్తం 7,07,698 ఓటర్లు

మిగతా 2లో



## డబ్బులతో బిఆర్ఎస్
# ప్రలోభాలు

- ఆలయంలో సామూహిక ప్రమాణాలు
- ఖాళీ బీర్ బాటిల్లపై వాటర్ బాటిల్ స్టిక్కర్లు
- ఫేక్ డాక్యుమెంటుతో కాంగ్రెస్‌పై దుష్ప్రచారం
- కాంగ్రెస్ అభ్యర్థి రాజేష్‌రెడ్డిపై బురదచల్లే యత్నం
- ఎమ్మెల్యే మర్రి దిగజారుడు తనమంటూ కాంగ్రెస్ మండిపాటు



ఖానాపూర్‌గ్రామంలో దేవాలయంలో బిఆర్ఎస్‌కు ఓటు వేస్తామంటూ ప్రమాణంచేయిస్తున్న ఎంపిటిసి




స్టిక్కర్లను ఖాళీ బీర్ బాటిల్లపై అంటించి ఫేక్ ప్రచారం



కాంగ్రెస్ వారు కారుఅద్దాలు పగులగొట్టినట్లు ప్రచారం

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మేజర్‌న్యూస్:** నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ డబ్బులతో ప్రలోభపెట్టి ఓట్లు కొనుగోలు చేసేందుకు ప్రయత్నిస్తున్న సంఘటనలు ఒక్కొక్కటిగా వెలుగు చూస్తున్నాయి. ఇటీవల తెలకపల్లి మండలంలో ఎమ్మెల్యే కుమారుడు మర్రి శశిధర్ రెడ్డి ఓ ఆలయంలో కుల సంఘ పెద్దలకు డబ్బులు ఇస్తూ దొరికిపోయాడు. తాజాగా బిజినేపల్లి మండలం ఖానాపూర్ గ్రామంలో ఎంపిటిసి రఘుమారెడ్డి చెన్న కేశవ స్వామి ఆలయానికి కప్పు వేయించేందుకు ఆర్థిక సహాయం ప్రకటించి ఒకులస్థులచే సామూహికంగా ఆలయంలో ప్రమాణం చేయిస్తున్న వీడియోవైరల్ అయింది. నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీల మధ్య హెూరాహెూరి పోరు కొనసాగుతుంది. అహంభావానికి ఆత్మగౌరవానికి పోటీగా ప్రజలు భావిస్తూన్న తరుణంలో బిఆర్ఎస్‌పార్టీ ప్రలోభాలకు తెరలేపింది. ఇప్పటికే నియోజకవర్గంలోని గ్రామాలలో ప్రధానంగా కులసంఘాలకు డబ్బులు ఎరవేస్తున్న విషయం కాంగ్రెస్‌తోపాటు విపక్ష నేతలు కూడా ఆరోపిస్తున్నారు. ఇక మద్యం అధికారుల అండదండలతో బాహాటంగా సరఫరా కొనసాగిస్తున్నారు. వీరి ఆరోపణలను రుజువు చేస్తూ ఆలయాల్లో డబ్బుల పంపిణి కార్యక్రమానికి సంబంధించిన వీడియోలు ఎన్నికల అదికారులకు కాంగ్రెస్ పార్టీ ఫిర్యాదుచేసింది.

**ఫేక్ డాక్యుమెంట్లు మార్ఫింగ్ ఫోటోలు..** నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలో ఎంతోకాలంగా బిఆర్ఎస్ ఆకృత్యాలకు బలయిన ప్రజలు, వివిధ పార్టీల కార్యకర్తలు, అవినీతి దోపిడికి వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీకి అనూహ్య మద్దతు లభిస్తుందన్న భావన వ్యక్తమవుతున్న

మిగతా 2లో

## ఓటమి భయంతో
# ఆర్యవైశ్యులపై మున్సిపల్ చైర్మన్ దాడి

- బీఆర్ఎస్ గుండాల దాడిని ఓటుతోనే బుద్ధి చెప్తాం
- బిఆర్ఎస్ ఓటమికి కారణం ఎడ్మసత్యమే
- ఆర్యవైశ్య సంఘం నాయకులు బొమ్మ ఆంజనేయులు



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** బీఆర్ఎస్ ఓటమి భయంతోనే ఆర్యవైశ్యులపై మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం దాడులకు పాల్పడుతున్నారని ఆర్యవైశ్య సంఘం నాయకులు బొమ్మ ఆంజనేయులు తెలిపారు. బుధవారం కల్వకుర్తి పట్టణంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆర్యవైశ్య సంఘం నాయకులతో కలిసి బొమ్మ ఆంజనేయులు మాట్లాడుతు ఓటర్లకు డబ్బులు పంచుతున్నాడన్న నెపంతో మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యంతో పాటు మరో ఐదుగురు తనపై అన్యాయంగా దాడి చేసినట్లు పేర్కొన్నారు, తన నోటికొచ్చినట్టు నానా బూతులు తిడుతూ మీ ఆర్యవైశ్యులకు రాజకీయం అవసరమారా అంటూ తీవ్రంగా కించపరచడం జరిగిందని బొమ్మ ఆంజనేయులు మీడియాకు వివరించారు, ఒక సైకోల వ్యవహరిస్తూ ఆర్యవైశ్యుల పై ఎడ్మ సత్యం భౌతిక దాడులకు పాల్పడడం సిగ్గుచేటనీ ఆర్యవైశ్య సంఘం నాయకులు దాచేపల్లి శ్రీనివాసులు, సతీష్, ప్రసాద్ లు ఆరోపించారు, దాడికి నిరసనగా కల్వకుర్తిలో ఆర్యవైశ్యులు వ్యాపార సముదాయాలు మూసివేసి సంఘీభావం తెలుపడం జరిగిందన్నారు, దాడిని ఆర్యవైశ్యులు తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు, బిఆర్ఎస్ నాయకుల దాడులకు భయపడేది లేదని ఓటుతోనే బుద్ధి చెప్తామన్నారు, కల్వకుర్తిలో ఎడ్మ సత్యం ఆటలు ఇక సాగనివ్వమన్నారు, రాజ్యాంగ హక్కులను ఉల్లంఘించేలా వ్యవహరించడం బిఆర్ఎస్ నాయకులకు తగదని, దమ్ముంటే అభివృద్ధి చేసి ప్రజల మన్ననలు పొందాలన్నారు, దాడులతో బెదిరించడం, తన రాజకీయ జీవితానికి ముగింపు తానే పెట్టుకుంటున్నారని జోష్యం చెప్పారు, జైపాల్ యాదవ్ ఓటమికి ఎడ్మ సత్యమే కారకుడు అవుతాడని, దాడుల వెనుక ఆర్యవైశ్య సంఘం నాయకులు కొండురు గోవర్ధన్ పాత్ర ఉందని వారు ఆరోపించారు. కీర్తిశేషులు మాజీ ఎమ్మెల్యే ఎడ్మ కిష్టారెడ్డి కి ఆర్యవైశ్యులు ఎంతోమంది సేవ చేయడం జరిగిందనీ, ఇలాంటి పరిస్థితులు ఎప్పుడు చూడలేదన్నారు, ఈ ఎన్నికల్లో ఆర్యవైశ్యుల సత్తా ఏంటో చూపిస్తామని హెచ్చరించారు, ఈ విలేకరుల సమావేశంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు గంప శ్రీను, వాస శేఖర్, వజ్ర లింగం, బచ్చు రఘు, ముత్యాలు, సింహయ్య తదితరులు ఉన్నారు.

# వివి ప్యాట్ల తరలింపు

- 144 సెక్షన్ అతిక్రమిస్తే చర్యలు
- అల్లంపూర్ ఎస్సై రమేష్



**అల్లంపూర్ మేజర్ న్యూస్:** అల్లంపూర్ మండలంలోని 14 గ్రామాలలో నేడు జరగబోయే నియోజకవర్గ శాసనసభ ఎన్నికలలో 144 సెక్షన్ అమల్లో ఉన్నదని ఎవరైనా అతిక్రమిస్తే అట్టి వారిపై చర్యలు తీసుకోబడుతుందని అల్లంపూర్ ఎస్సై రమేష్ అన్నారు. బుధవారం రోజు అల్లంపూర్ లోని జడ్.పి.హెచ్.ఎస్ హరిజనవాడ, ప్రభుత్వ జూనియర్ కళాశాల ,జడ్.పి.హెచ్.ఎస్ ప్రభుత్వ బాలికల పాఠశాల, ప్రభుత్వ జడ్పిహెచ్ఎస్ బాలుర పాఠశాల, ఈమాపురంలోని మండల ప్రాథమిక పాఠశాలలో, ఆయా గ్రామాలకు ఎస్ఐ రమేష్ ఆధ్వర్యంలో వివి ప్లాట్లను ఆయా పోలింగ్ బూతులకు తరలించారు. అల్లంపూర్ మండలంలోని 35 పోలింగ్ బూతులు ఉండగా మహిళా ఓటర్ల సంఖ్య 13,297 పురుషుల ఓటర్ల సంఖ్య 13627 ఇతరులు ఒకటి మొత్తం ఓటర్ల సంఖ్య 26,921 ఉన్నాయన్నారు. మండలంలోని ఆయా గ్రామాలలో ఓటర్లు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా నిర్భయంగా వినియోగించుకోవాలన్నారు. ఆయా పార్టీల నాయకులు ఓటర్లను

మిగతా 2లో

సూర్య
www.suryaa.com
గురువారం
30 నవంబరు 2023

## డబ్బులతో బిఆర్ఎస్ ప్రలోభాలు

**(మొదటిపేజీ తరువాయి)**

తరుణంలో బిఆర్ఎస్ ఒకవైపు ఆర్థిక ప్రలోభాలు, బెదిరింపులకు పాల్పడు తుండగా మరోవైపు సోషల్ మీడియాలో కాంగ్రెస్ అభ్యర్థిపై ఫేక్ న్యూస్‌లు మార్ఫింగ్ ఫోటోలతో దుష్ప్రచారం కొనసాగుతుంది. ఐతే పోలింగ్ వేళ హడావిడిలో స్పష్టంగా ఈఫేక్ డాక్యుమెంట్లు, ఫోటోల ప్రచారం కలకలం రేపుతుంది. ఈ పోస్టింగ్‌ల వెనక బిఆర్ఎస్ హస్తం ఉందని కాంగ్రెస్‌పార్టీ ఆరోపిస్తున్నది. కాంగ్రెస్ అభ్యర్థి కూచకుళ్ల రాజేష్‌రెడ్డి వద్దకు వచ్చే వాటర్ బాటిల్లపై ఆయన పేరుతోఉన్న స్టిక్కర్‌ను అతికిం చారు. ఈ స్టిక్కర్‌ను ఖాళీ బీర్‌బాటిల్ పై అంటించి రాజేష్‌రెడ్డికి వ్యతిరేకంగా కామెం ట్లతో పోస్టింగ్‌లు పెడుతున్నారు. ఇక బిఆర్ఎస్ అభ్యర్థి మంత్రి ర్యాలి చూసి ఓర్వలేక కారు అద్దాలు పగలగొట్టారంటూ పోస్టింగ్‌లు సోషల్ మీడియాలో దర్శనమిచ్చా. తాను ప్రజలకు ఇచ్చి వాగ్దానాలు నెరవేరుస్తానంటూ ఓ బాండ్ పేపర్ డాక్యుమెంటును రాజేష్ రెడ్డివిడుదల చేశారు.దాన్ని మార్ఫింగ్ చేసి తనకుతానే వ్యతిరేకంగా రాసినట్లు ఇందులో రాసి సోషల్ మీడియాలో పోస్టింగ్ లు వెలువడుతున్నాయి. వీటన్నింటిపై కాంగ్రెస్‌పార్టీ ఎన్నికల అదికారికి బుధవా రం ఫిర్యాదు చేసినట్లు ఎన్నికల ఏజంట్ నరెందర్ రెడ్డితెలిపారు.


భారతీయ गैर न्यायिक
एक सौ रुपये
Rs. 100
रु. 100
ONE HUNDRED RUPEES
भारत INDIA
INDIA NON JUDICIAL
తెలంగాణ तेलंगाना TELANGANA

కాంగ్రెస్ అభ్యర్థి రాజేష్ రెడ్డి రాసినట్లుగా ఫేక్ డాక్యుమెంట్

***అప్రమత్తంగా ఉండండి : రాజేష్ రెడ్డి..***

బిఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే మర్రిజనార్ధన్ రెడ్డి ఓటమి భయంతోనే ఇదంతా చేస్తున్నాడని కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి రాజేష్ రెడ్డి ఆరోపించారు. కార్యకర్తలు అధైర్య పడకుండా ప్రజలను అప్రమత్తంచేయాలని తమ ఓటును న్యాయంగా ధర్మంగా వినియోగించుకుని అరాచపాలనకు దైర్జన్యాలకు తెరవేయాలని పిలుపు నిచ్చారు. అహంభావానికి ఆత్మగౌరవానికి జరుగుతున్న ఈ పోరాటంలో ప్రజలు కాంగ్రెస్‌కు అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు.

## డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్

**గద్వాల మేజర్ న్యూస్:** సాధారణ ఎన్నికలకు సంబంధించి పోలింగ్ స్టేషనులకు ఈవీఎంలు, సామగ్రి తరలించినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి తెలిపారు. బుధవారం గద్వాల లోని ప్రియదర్శిని డిగ్రీ కళాశాలలో ఏర్పాటుచేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రంను సందర్శించారు. ఎన్నికల అధికారులు, సిబ్బంది 303 పోలింగ్ కేంద్రాలకు ఈవీఎంలు, పోలింగ్ సామాగ్రిని 34రూట్లకు ఆయా సెక్టరియాల్ అధికారులు, మైక్రో అబ్జర్వర్ల తో తరలించినట్లు తెలిపారు. పోలింగ్ అధికారులు వివి ప్యాట్, బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్లను, పోలింగ్ సామాగ్రి చెక్ చేసుకోవాలని సిబందికి ఆదేశించారు. కంట్రోల్ యూనిట్ ఆన్ చేసి, అభ్యర్థుల లిస్టు కరక్ట్ గా ఉందా లేదా అన్నది చెక్ చేయాలన్నారు. ఈనెల 30న ఉదయం 7 నుండి సాయంత్రం ఐదు గంటల వరకు జరిగే పోలింగ్లో ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు. ఓటర్లు ఏపిక్ కార్డు అందని పక్షంలో 12 రకాల గుర్తింపు కార్డులలో ఏదో ఒకటి తీసుకుని పోలింగ్ కేంద్రానికి వెళ్లి ఓటు హక్కు వినియోగించుకోవాలని జిల్లా ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్, చీర్ల శ్రీనివాస్, సంబంధిత అధికారులు తదితరులు ఉన్నారు.

## గోపాలపేటలో 144 సెక్షన్

**గోపాలపేట మేజర్ న్యూస్ :** గురువారంజరిగే అసెంబ్లీ ఎన్నికల దృష్టి నీ పెట్టుకొని జిల్లా ఉన్నత అధికారుల ఆదేశానుసారం గోపాలపేట మండలంలో 144 సెక్షన్ అమల్లో ఉన్నదని ఎస్సై వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలు తెలిపారు మంగళవారం సాయంత్రం ఐదు గంటల 5 నుండి ఒకటో సాయంత్రం ఐదు గంటల వరకు వర్తిస్తుందని ప్రజలు గ్రహించాలని నలుగురు కన్నా ఎక్కువమంది ఉండకూడదని తెలిపారు ఇళ్ల దగ్గర వ్యాపార సంస్థల దగ్గర రోడ్లమీద ప్రభుత్వ కార్యాలయం దగ్గర ఎట్టి పరిస్థితుల్లో ఐదుగురికి మించి ఉండకూడదని ఒకవేళ 144 అతిక్రమిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకోబడునని తెలిపారు పార్టీ జెండాలు కర్రలు పట్టుకొని రెచ్చగొట్టే ప్రసంగాలు చేయకూడదని మైకులు ఉపయోగించకూడదని ఎస్సై తెలిపారు కాగా గోపాలపేట మండలంలో మొత్తం 33 బూతులు ఏర్పాటు చేసినట్లు తాసిల్దార్ శ్రీనివాసులు తెలిపారు బూతుల కేంద్రాలను సౌకర్యాలను తాసిల్దార్ సాయంత్రం పరిశీలించారు.

## సర్వం సిద్ధం

**(మొదటిపేజీ తరువాయి)**



ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. మహబూబ్‌నగర్ నియోజకవర్గంలో టిఆర్‌యస్, కాంగ్రెస్, బిజెపి మధ్య ప్రధాన పోటీ నెలకొనింది. ఇటు జడ్చర్ల, అటు దేవరకద్రలోని ఇదే వాతావరణం నెలకొంది. ఎన్నికల పోలింగ్ నిర్వహణకోసం జిల్లా వ్యాప్తంగా 4542 మంది సిబ్బందిని నియమించారు. దేవరకద్రలో 975 మంది, జడ్చర్లలలో 1208, మహబూబ్‌నగర్ 1320 మంది ఎన్నికల సిబ్బంది నియమితులైయ్యారు. మహబూబ్‌నగర్ నియోజకవర్గంలో పురుషులు 1,25,808, మహిళలు 1,26,498 మొత్తం కలిపి 2,52,355 ఓటర్లు ఉన్నారు. అదేవిధంగా జడ్చర్ల నియోజకవర్గంలో పురుషులు 110772, మహిళలు 109456 మొత్తం కలిపి 220244, దేవరకద్ర నియోజకవర్గంలో పురుషులు 117118, మహిళలు 118029 మొత్తం కలిపి 235154 ఓటర్లు ఉన్నారు. ఈ మూడు నియోజికవర్గాలకు పోలింగ్ నిర్వహించేందుకు అధికార యంత్రాంగం అన్ని చర్యలు తీసుకున్నారు. ఇది ఇలా ఉండగా అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా ఎలాంటి అవంచనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ యంత్రాంగం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంది. జిల్లా ఎస్పి, కలెక్టర్ల సంరక్షణలో ఎన్నికల పోలింగ్ జరనుంది. నేటి ఉదయం 7 గం॥ల నుండి 5 గం॥ వరకు పోలింగ్‌కు అవకాశం కల్పించారు. వికలాంగులకు, వయో వృద్ధులకు ఓటు వేసేందుకు వీలుగా ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. హేమా హేమీలు పోటీపడుతున్న మహబూబ్‌నగర్ జిల్లాలో చివరికి ఓటరు నాడి ఎటువైపు ఉందోనని రాజకీయ పరిశీలకులు తర్జన భర్జన పడుతున్నారు.

# అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ కు సర్వం సిద్ధం



**లింగాల, మేజర్ న్యూస్ :** మారుమూల గిరిజన ప్రాంతమైన లింగాల మండలంలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ కు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశారు. నేడు జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పటిష్టమైన చర్యలు చేపట్టినట్లు ఎన్నికల సెక్టర్ అధికారిని ఎంపీడీవో గీతాంజలి తెలిపారు. పోలీసుల బందోబస్తు నడుమ బుధవారం సాయంత్రం మండలంలోని వివిధ గ్రామాలలో ఎన్నికల సిబ్బంది ఈవీఎం తదితర ఎలక్ట్రానిక్ ఓటింగ్ పరికరాలతో పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారు. మండలంలో 34 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయగా నల్లమల అటవీ ప్రాంతంలో చెంచు ఓటర్ల సౌలభ్యం కోసం అదనంగా 9 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. మండలంలో 30 వేల 63 మంది ఓటర్లు ఉండగా వారిలో మహిళలు అధికంగా 15 వేల 86 మంది ఉన్నారు. పురుషులు 14 ,976 మంది ఓటర్లు ఉన్నారు. అత్యధికంగా లింగాలలో ఆరు పోలింగ్ కేంద్రాల ఏర్పాటు చేయగా 610 2 మంది ఓటర్లు, అత్యల్పంగా అప్పాపూర్ పెంటలో 367 మంది ఓటర్లు ఉన్నారు. మహిళలు అధికంగా లింగాల లో 3,125 మంది అత్యల్పంగా అప్పాపూర్ పెంటలో 195 మంది ఓటర్లు ఉండగా పురుషులు అత్యధికంగా లింగాలలో 297 7 అత్యల్పంగా అప్పాపూర్ పెంటలో 172 మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించు కోనున్నారు. కాగా నల్లమల అడవి ప్రాంతంలోని చెంచుపెంటలో ఓటర్ల రవాణా దూరం తగ్గించాలని ఉద్దేశంతో చెంచు పెంటలలో అనువైన మౌలిక వసతులను కల్పించి తొమ్మిది పోలింగ్ కేంద్రాలను నూతనంగా ఏర్పాటు చేసి సిబ్బందిని పోలికంద్రాలకు పంపించారు. మండలంలో సమస్యత్మక పోలింగ్ కేంద్రంగా అవుసలికుంట గుర్తించిన అధికారులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడంతో పాటు మండలంలోని అన్ని పోలింగ్ కేంద్రాలలో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా పటిష్టమైన పోలీస్ బందోబస్తు చర్యలను చేపట్టారు. ఎన్నికల నిబంధనలను అమలుపరచుకు ప్రశాంత వాతావరణము ఎన్నికలు నిర్వహించేందుకు అన్ని చర్యలు చేపట్టినట్టు ఎన్నికల సెక్టార్ అధికారిని ఎంపీడీవో గీతాంజలి తెలిపారు.

# ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా సహకరించాలి

### - 144 సెక్షన్ అమలులో ఉంది - ఐదుగురికి మించి గుమిగూడ కూడదు - కొత్తకోట ఎస్సై మంజునాథ్ రెడ్డి

**కొత్తకోట మేజర్ న్యూస్ :** మంగళవారం సాయంత్రం నుంచి డిసెంబరు 1 ఉదయం 6గంటల వరకు పలు నిషేధాజ్ఞలు ఉన్నాయని, ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని కొత్తకోట ఎస్సై మంజునాథ్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పోలింగ్ కేంద్రాల చుట్టుపక్కల 200 మీటర్ల మేర మంగళవారం సాయంత్రం 5 నుంచి 30వ తేదీ రాత్రి 8గంటల వరకు 144 సెక్షన్ అమలులో ఉంటుందని అయిదుగురు అంతకన్నా ఎక్కువ మంది జనం గుమిగూడ కూడదని, మంగళవారం సాయంత్రం 5 గంటలకు ఎన్నికల ప్రచారం గడువు ముగిసిందని, ఎటువంటి ర్యాలీలు, సభలు, ఫోన్ల ద్వారా సోషల్ మీడియాలలో ప్రచారాలు చేయకూడదని హెచ్చరించారు. ఎక్కడైనా పార్టీ జెండాలు, ప్లకార్డులు, కర్రలు పట్టుకొని రెచ్చగొట్టే ప్రసంగాలు చేయకూడదని, ప్రజలు నిర్వహించుకునే వేడుకల్లో మైకులు, సంగీత కార్యక్రమాలపైనా నిషేధం ఉంటుందని అన్నారు.నిబంధనలు అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై మంజునాథ్ రెడ్డి పేర్కొన్నారు.



## వివి ప్యాట్ల తరలింపు

**(మొదటిపేజీ తరువాయి)**

ప్రలోభలకు గురిచేసే ఎన్నికల అధికారుల ఆదేశాల మేరకు తగిన ఆధారాలతో వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామాలలో ఓటర్లకు ఎవరైనా పార్టీలకు సంబంధించిన నాయకులు డబ్బు మద్యం పంపకాలు చేస్తే అట్టివారిపై కఠిన చర్యలు ఉంటాయన్నారు. మండలంలోని ఎనిమిది సమస్య ఆత్మక పోలింగ్ బూతులను గుర్తించడం జరిగిందన్నారు అల్లంపూర్ టౌన్ లోని 4 పోలింగ్ బూతులు ,సుల్తానాపురం ,లింగన్వాయ్, క్యాతూరు ,బుక్కాపురం , గ్రామాలుగా గుర్తించడం జరిగిందని ఎస్ఐ రమేష్ తెలిపారు. ఈ గ్రామాలలో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు ఓటర్లు నిర్భయంగా తమ ఓటు హక్కును స్వేచ్ఛగా ఉపయోగించుకోవాలని కోరారు.

# పోలింగ్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తి

**● ప్రజలందరూ తప్పక ఓటు హక్కును వినియోగించుకోవాలి ● ఉదయం 7 నుంచి 5 వరకు పోలింగ్ ● ఓటు వేయాలంటే గుర్తింపు కార్డు తప్పనిసరి ● జిల్లాలో మొత్తం 28,19,067 ఓటర్లు ● 2439 పోలింగ్ బూత్‌ల ఏర్పాటు ● జిల్లా వ్యాప్తంగా 12,510 మంది పోలింగ్ సిబ్బంది ఏర్పాటు ● ఐదు నియోజక వర్గాలలో 126 మంది అభ్యర్థులు పోటీ ● అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధింపు ● మేడ్చల్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతం పోట్రూ**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (నవంబర్ 28): ఈ నెల 30న, గురువారం జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ కు మేడ్చల్ జిల్లాలోని ఐదు నియోజక వర్గాలలో అన్ని ఏర్పాట్లు చేసినట్లు మేడ్చల్ జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ అన్నారు. బుధవారం ఆయన జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా విలేఖరులతో మాట్లాడుతూ... పోలింగ్ ఉదయం 7 గంటలకు ప్రారంభమై సాయంత్రం 5 గంటలకు కొనసాగుతుందన్నారు. అలాగే, 5 గంటల లోపు క్యూలో నిలబడిన ఓటర్లు అందరూ ఓటు హక్కును వినియోగించుకునేందుకు అవకాశం కల్పిస్తామన్నారు. ఈ ఎన్నికల్లో జిల్లాలో ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరు కూడా ఓటు హక్కును వినియోగించుకోవాలని, తద్వారా వంద శాతం పోలింగ్ నమోదయ్యేలా సహకరించాలని కలెక్టర్ కోరారు.

**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని మొత్తం ఓటర్లు 28,19,067 మంది:**

జిల్లాలో మొత్తం ఓటర్లు 28,19,067 మంది ఉన్నారని అందులో పురుషులు 14,59,629 మంది, స్త్రీలు 13,59,057 మంది, థర్డ్ జెండర్స్ 381 మంది ఉన్నారనీ కలెక్టర్ తెలిపారు.

**జిల్లాలో 2,439 పోలింగ్ కేంద్రాలు:**

ఇందుకు గాను జిల్లా వ్యాప్తంగా 841 లొకేషన్స్‌లో 2,439 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామని ఇందులో అర్బన్‌లో 2,280లు, రూరల్ లో 159లు ఉన్నాయన్నారు.

**ఐదు నియోజకవర్గాలలో 126 మంది అభ్యర్థులు:**

కాగా, ఈ సారి ఎన్నికల్లో జిల్లాలోని ఐదు అసెంబ్లీ నియోజక వర్గాలు మేడ్చల్, ఉప్పల్, కూకట్పల్లి, కుత్బుల్లాపూర్, మల్కాజిగిరి నియోజక వర్గాలలో కలిపి మొత్తం 126 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారన్నారు. అందులో మేడ్చల్ నియోజక వర్గంలో 22 మంది పోటీ పడుతున్నారని కూడా కలెక్టర్ వెల్లడించారు.

**పోలింగ్ కేంద్రాలలో అన్ని వసతులు:**

జిల్లాలో ఏర్పాటు చేసిన అన్ని పోలింగ్ కేంద్రాలలో అన్ని మౌలిక వసతులు కల్పించామని, కేంద్ర ఎన్నికల సంఘం నిబంధనల మేరకు అంగవైకల్యం, అందులకు ప్రత్యేక ఏర్పాట్లు చేసామని అలాగే, బ్రెయిలీ లిపి లో ఉన్న నమూనా బ్యాలెట్ పై ఓటు వినియోగం పై అంధులు, ఓటు హక్కు కల్పించడం జరుగుతుందని, అలాగే వృద్ధులు, అందులకు ఇప్పటికే గుర్తించిన కేంద్రాలలో వీల్ ఛైర్స్ ఏర్పాటు చేసామన్నారు.

**బ్యాలెట్ యూనిట్లు - వాటి వివరాలు:**

జిల్లా వ్యాప్తంగా 5 అసెంబ్లీ నియోజకవర్గాలలో బ్యాలెట్ యూనిట్లు - 6,422 కంట్రోల్ యూనిట్లు 3,050, వి,వి ప్యాట్లు 3,373 వినియోగిస్తున్నామనీ, ఏదైనా కారణాల వల్ల బ్యాలెట్ యూనిట్లు మోరాయించిన యెడల 15 నిమిషాల్లో రీ- ప్లేస్ చేసేందుకు అదనపు యూనిట్లను కూడా అందుబాటులో ఉంచామన్నారు.

**మేడ్చల్ జిల్లాలో 12,510 మంది పోలింగ్ సిబ్బంది:**

ఈ ఎన్నికల కోసం మేడ్చల్ జిల్లాలోనీ ఐదు నియోజక వర్గాల్లో 2,439 పోలింగ్ కేంద్రాలకు గాను 12,510 మంది పోలింగ్ సిబ్బందిని నియమించామని, అందులో 2,880 మంది పీవోలు, 2,860 మంది ఏపీవోలు, 6,570 మంది ఓపీవోలు ఉన్నారన్నారు. ఆరోగ్య కారణాల వల్ల సిబ్బందిలో ఎవరైనా డ్యూటీ చేయలేని పరిస్థితి ఉంటే, దానికి గాను 10 శాతం సిబ్బందిని అదనంగా తీసుకున్నామన్నారు.



పోలింగ్ సామాగ్రిని తీసుకెళ్తున్న సిబ్బంది



**పోలింగ్ సామాగ్రి తరలింపుకు 820 వాహనాల ఏర్పాటు:**

జిల్లాలోనీ ఐదు నియోజక వర్గాలకు గానీ ఐదు డిస్ట్రిబ్యూట్ కేంద్రాలను ఏర్పాటు చేశామని కలెక్టర్ చెబుతూ ఈ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల నుంచి పోలింగ్ సిబ్బంది, ఎన్నికల సామాగ్రిని పోలింగ్ కేంద్రాలకు తరలించేందుకు గాను చిన్న, పెద్ద కలిపి 820 వాహనాలను ఏర్పాటు చేశామని, వీటన్నిటికి జీపీఎస్ అనుసంధానం చేశామన్నారు. జిల్లా అంతటా కలిపి 173 మైక్రో అబ్జర్వర్స్ ను కూడా ఏర్పాటు చేశామని, వీరంతా పోలింగ్ ప్రక్రియను పరిశీలిస్తారన్నారు. జిల్లాలోనీ 135 క్రిటికల్ పోలింగ్ కేంద్రాలలో పాటు అన్ని పోలింగ్ కేంద్రాలను కూడా వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేశామన్నారు. వీటిని జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన టీవీలో చూసుకోవచ్చన్నారు.

**పోస్టల్ బ్యాలెట్:** జిల్లాలో గత ఎన్నికల్లో 3,154 మంది పోస్టల్ బ్యాలెట్ ను వినియోగించుకొనగా, ఈ సంవత్సరం ఇప్పటి వరకు 7,628 మంది పోస్టల్ బ్యాలెట్ వినియోగిచుకొన్నారన్నారు. మరో 1507 నీ బయటికి పంపామన్నారు.

**జిల్లాలో 135 క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు:**

జిల్లాలో క్రిటికల్ పోలింగ్ స్టేషన్స్ లొకేషన్స్ 135 వున్నాయని, వీటి లింకును రిటర్నింగ్ అధికారులు, జిల్లా ఎన్నికల అధికారి, కమిషనర్ ఆఫ్ పోలీస్ కార్యాలయాలకు కు అనుసంధానం చేశామన్నారు.

**సి-విల్‌కు 287 ఫిర్యాదులు:**

జిల్లాలో ఈ సారి సి - విజిల్ యాప్ ద్వారా మొత్తం 287 ఫిర్యాదులు వస్తే, అందులో 209 నిర్ధారించి, చర్యలు తీసుకున్నామని, ఇందులో రెండు డబ్బులు పంపిణీ కేసులు కూడా ఉన్నాయన్నారు. సువిధ కింద 3,200 వినతులకు పర్మిషన్లు ఇచ్చామన్నారు. జిల్లాలో డ్రైడే ను అమలు చేస్తున్నామన్నారు. పోలింగ్ జరిగిన తర్వాత బ్యాలెట్ యూనిట్లను తరలించే వాహనాలకు కెమెరాలు బిగించి, జీపీఎస్ అనుసంధానం చేశామని కూడా కలెక్టర్ ఈ సందర్భంగా వెల్లడించారు.

**కౌంటింగ్ కేంద్రాలలోనూ ఏర్పాట్లు:**

కౌంటింగ్ కేంద్రాల లోనూ అన్ని ఏర్పాట్లు చేశామని కలెక్టర్ వివరిస్తూ... పోలింగ్ జరిగిన తర్వాత బ్యాలెట్ యూనిట్లను డిస్ట్రిబ్యూట్ కేంద్రాలకు తరలించి, భద్రపరుస్తామని, వాటిని లైవ్ స్ట్రీమింగ్ లో పెడతామన్నారు. డిసెంబర్ 3న ఉదయం 8 గంటలకు ఓట్ల లెక్కింపు మొదలవుతుందని ఇందుకు కూడా అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. జిల్లాలోని ఐదు నియోజక వర్గాల ఓట్ల లెక్కింపు ప్రక్రియ బోగారం లోని హోలీ మేరీ ఇంజినీరింగ్ కాలేజీలో జరుగుతుందన్నారు. ఓట్ల లెక్కింపు అవసరమైన 28 టేబుల్స్ కూడా ఏర్పాటు చేశామని అన్నారు. ఓట్ల లెక్కింపు రౌండ్లకు సంభందించిన విషయాలను కలెక్టర్ వెల్లడిస్తూ, మేడ్చల్ నియోజక వర్గ ఓట్లను 21 రౌండ్లలో, కుత్బుల్లాపూర్ ఓట్లను 22 రౌండ్లు, మల్కాజిగిరి - 22, ఉప్పల్ - 21, కూకట్ పల్లి - 21 రౌండ్లు లెక్కించే అవకాశం ఉందన్నారు.

## వైద్య శిబిరంను పరిశీలించిన జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా: రఘునాథ స్వామి







మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (నవంబర్, 29):

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర మండలం బోగారంలోని హోలీ మేరీ ఇంజినీరింగ్ కాలేజీలోని ఎన్నికల సామాగ్రి డిస్ట్రిబ్యూషన్ సెంటర్ లో వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక వైద్య శిబిరంను ఏర్పాటు చేసింది. దీనిని బుధవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా: రఘు నాథ స్వామి పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... వైద్య అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. అవసరమైతే 108, ఈఎంఆర్ఐ సేవలను వినియోగించుకోవాలన్నారు. ఎన్నికల సమయంలో ఎలాంటి వైద్య పరమైన అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు సిబ్బంది సిద్ధంగా ఉండాలన్నారు.

## ఎన్నికల పోలింగ్ నిర్వాహణకు సర్వం సిద్దం



ఎన్నికల సామాగ్రితో పోలింగ్ కేంద్రాలకు తరలి వెళ్తున్న ఎన్నికల సిబ్బంది

కొడంగల్ రూరల్, మేజర్ న్యూస్, (నవంబరు 29): కొడంగల్ నియోజకవర్గంలో ఎన్నికల నిర్వాహణకు పోలింగ్ ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి లింగ్యానాయక్ తెలిపారు. కొడంగల్ నియోజకవర్గంలో 275 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అందులో 146 వెబ్ కాస్టింగ్ పోలింగ్ కేంద్రాలు ఉన్నట్లు వివరించారు. నియోజకవర్గంలో మొత్తం 2, 36, 625 ఓటర్లు ఉండగా పురుషులు 1, 17, 303, మహిళలు 1, 19, 310, ఇతరులు 12 మంది ఉన్నట్లు వివరించారు. పోలింగ్ నిర్వాహణకు సెక్టార్ అధికారులుగా 29 మంది, పీవో, ఏపీవోలు 1300 మంది ఫ్లయింగ్ స్క్వాడ్ టీంలు, స్టాటికల్ సర్వేలైన్స్ 4 టీంలు, మైక్రో అబ్జర్వర్‌లు 90 మంది, పోలింగ్ కేంద్రాల బయట వెబ్ కాస్టింగ్ 76 పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎన్నికల సిబ్బందిని తరలించేందుకు 36 బస్సులు, ఇతర వాహనాల ద్వారా రవాణా సౌకర్యం కల్పించి జీపీఎస్ వ్యవస్థను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

## ప్రలోభాలకు లొంగకుండా ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలి

**తెలంగాణ దళితదండు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎర్రమళ్ల మొగులన్న**



ఘట్‌కేసర్, మేజర్‌న్యూస్(నవంబర్, 29): రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని తెలంగాణ దళితదండు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎర్రమళ్ల మొగులన్న కోరారు. నేడు జరగనున్న శాసనసభ ఎన్నికల సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన వజ్రాయుధం లాంటి ఓటు హక్కును పార్టీల ప్రలోభాలకు లొంగకుండా కులమతాలకు అతీతంగా ప్రజాప్రయోజనాల కోసం బీఆర్ అంబేద్కర్ సూచించిన ప్రకారం ఓటు హక్కు ద్వారా పోరాడి రాజులవుతారో అమ్ముకొని బనివవుతారో నిర్ణయించుకొని ఓటును వినియోగించుకోవాలని అన్నారు. విద్య, వైద్యం, మౌలిక సదుపాయాలు కల్పించగలిగే వారికే ఓటు వేయాలని ఆయన కోరారు.

## కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

**-పదేండ్ల అహంకారం పోవాలంటే కాంగ్రెస్ పార్టీ రావాలి.. హర్షలత**

**-ఆర్కేపురంలో లక్ష్మారెడ్డికి మద్దతుగా ప్రచారం చేస్తున్న హర్షలత, ఉపేందర్ రెడ్డి, అంజని రెడ్డి తదితరులు**

ఎల్ బి నగర్, మేజర్ న్యూస్:

పదేండ్ల ఆహంకారం పోవాలంటే పదేండ్ల అవినీతిని తరమాలంటే మార్పు కావాలి కాంగ్రెస్ రావాలని ఆర్కేపురం డివిజన్ సీనియర్ మహిళ నాయకురాలు తమలపాకుల హర్షలత, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన చిలుక ఉపేందర్ రెడ్డి ఉన్నారు. ఆదివారం ఆర్ కేపురం డివిజన్ పరిధిలో వాసవి కాలనీ, మార్గదర్శి కాలనీ మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కిచ్చెనగారి లక్ష్మారెడ్డి మద్దతుగా కేఎల్‌ఆర్ కోడలు అంజనీరెడ్డి తో కలసి ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ కు ఓటేస్తే కేసీఆర్ కుటుంబం మాత్రమే బాగుపడుతుంది. నీళ్లు, నిధులు, నియమకాలన్నీ కల్వకుంట్ల కుటుంబ సమేతంగా పంచుకుంటున్నారని అన్నారు. పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు నిర్మించి ఇస్తానన్న సీఎం కేసీఆర్ మాట తప్పారని విమర్శించారు. కాంగ్రెస్ కు ఓటేస్తే నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు, ఉపాది దొరుకుతుందని అన్నారు. ఆరు గ్యారంటీలతో తెలంగాణ ప్రజలందరికీ సంపద సమానంగా పంచుతుందని అన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ తీసుకున్న పలు నిర్ణయాలతోనే హైదరాబాద్ ఎంతో అభివృాఎద్ధి చెందిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే అభివృాఎద్ధి సాధ్యమని అన్నారు. పేద ప్రజల సంక్షేమ కోరే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి లక్ష్మారెడ్డి భారీ మోజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఆర్ కేపురం డివిజన్ అధ్యక్షులు వున్న గణేష్, శకుంతల. శిరీష చౌదరి, నిర్మలా రెడ్డి, సోనీ, ధనలక్ష్మి, శ్రీవల్లి, సునితరెడ్డి బాలమణి. నాగ వలి తదితరులు పాల్గొన్నారు.

# శాసనసభ ఎన్నికల ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలి

## - జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి జి రవి నాయక్



**మహబూబ్‌నగర్, మేజర్ న్యూస్:** రాష్ట్ర శాసనసభ ఎన్నికల పోలింగ్ సందర్భంగా వచ్చే అన్ని ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి జి.రవి నాయక్ ఆదేశించారు. బుధవారం అయన సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో కలెక్టర్ కార్యాలయ సిబ్బంది, 1950 కాల్ సెంటర్, జిల్లా స్థాయి కంట్రోల్ రూమ్, మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ , సోషల్ మీడియా కంట్రోల్ రూమ్ ల సిబ్బంది, అధికారులతో సమీక్షించారు. 30వ తేదీ నిర్వహించనున్న ఎన్నికల పోలింగ్ సందర్భంగా ఏదైనా ఫిర్యాదులు వస్తే తక్షణమే కంట్రోల్ రూమ్ కి తెలియజేయాలని, అలాగే 1950 నెంబర్ కు వచ్చే ఫిర్యాదులను నమోదు చేసుకుని తక్షణమే పరిష్కరించేలా చూడాలని చెప్పారు. ఇందుకుగాను రెండు అవుట్ గోయింగ్ కాల్స్ తో పాటు ,రెండు ఇన్ కమింగ్ కాల్స్ ఫెసిలిటీ ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. జిల్లా స్థాయిలోని కంట్రోల్ రూమ్, సి విజిల్, 1950 ,సోషల్ మీడియా, మీడియా మానిటరింగ్ అన్ని కంట్రోల్ రూములు పూర్తి అప్రమత్తంగా ఉండి చురుకుగా పనిచేయాలని ఆదేశించారు .24 గంటల విధులకు నియమించబడిన ఉద్యోగులు రిలీవర్ వచ్చిన తర్వాతే విధుల నుండి రిలీవ్ కావాలని ,అప్పటివరకు విధులు నిర్వహించాలని చెప్పారు. పోలింగ్ స్టేషన్ లోపల బయట జరిగే సంఘటనలకు సంబంధించి కచ్చితంగా సమాచారాన్ని సంబంధిత రిటర్నింగ్ అధికారులు, పిఓ, సెక్టర్ ఆఫీసర్ల ద్వారా పూర్తిగా నిర్ధారణ చేసుకున్న తర్వాతే ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత కంట్రోల్ రూమ్ లు, ముఖ్యంగా సోషల్ మీడియా మానిటరింగ్ పై ఉందని చెప్పారు .కంట్రోల్ రూమ్ లో పోలింగ్ ప్రిసైడింగ్ అధికారులు, సెక్టోరల్ అధికారులు, రిటర్నింగ్ అధికారులు, మైక్రో అబ్జర్వర్లు, ఎంపీడీవో, తాసిల్దార్ అందరి ఫోన్ నెంబర్లతో సహా డేటాను నిర్వహించాలని తెలిపారు .సోషల్ మీడియాలో వచ్చే ఫిర్యాదులు 10 నిమిషాల లోపే స్పందించి సరేనా సమాచారాన్ని పంపించాల్సి ఉంటుందని ఆదేశించారు. ఎన్ కోర్ ద్వారా ఎప్పటికప్పుడు ఆన్లైన్లో అప్డేట్ చేయాలని, రిపోర్టులు అన్నింటిని జాప్యం లేకుండా అందులో సమర్పించాల్సిందిగా ఆదేశించారు. ముఖ్యంగా పోలింగ్ శాతానికి సంబంధించి ఓటర్ టర్న్ అవుట్ మరియు కంట్రోల్ రూమ్ అధికారులు, సిబ్బంది జాగ్రత్తగా అంకెలను తెలియజేయాలని చెప్పారు. ఎక్కడైనా ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘన సంబంధించి సమాచారం అందినప్పుడు తక్షణమే వివిధ నోడల్ అధికారులు బృందాలతో సమన్వయం చేసుకొని తక్షణ చర్యలు చేపట్టేలా పనిచేయాలన్నారు. అన్ని బృందాలు పూర్తి అప్రమత్తంగా ఉండి పోలింగ్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, ఇబ్బందులు పెట్టకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. 1950, సి-విజిల్, జిల్లా కమ్యూనికేషన్ ప్లాన్ ,సోషల్ మీడియా, మీడియా సర్టిఫికేషన్ నోడల్ అధికారులు, కలెక్టర్ కార్యాలయ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది ఈ సమావేశానికి హాజరయ్యారు.

# పోలింగ్‌కు సర్వం సిద్ధం




## - పోలింగ్ కేంద్రాలకు చేరిన సిబ్బంది

## - సమస్యాత్మక కేంద్రాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు

## - 60 మంది పోలీస్ సిబ్బందితో బందోబస్తు

**చిన్న చింతకుంట, మేజర్ న్యూస్ :** నేడు జరగనున్న తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు పోలింగ్ కేంద్రాలలో సర్వం సిద్ధం చేసినట్లు ఎన్నికల జోనల్ అధికారులు తెలిపారు. మండలంలో 36 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. వాటిలో చిన్నచింతకుంట లోని (6) అమ పూర్ లో (రెండు) ముచ్చింతలలో (రెండు) పోలింగ్ కేంద్రాలను సమస్యాత్మక కేంద్రాలుగా నిర్ధారించినట్లు అధికారులు తెలిపారు. ఈ కేంద్రాలలో సీసీ కెమెరా లను ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. వెయ్యిలోపు ఓటర్లు ఉన్న పోలింగ్ కేంద్రాల్లో ఒక ప్రోసెడింగ్ అధికారి, ఏపీవో తోపాటు ఇద్దరు ఎన్నికల సిబ్బంది ఉంటారు. 1000 పైగా ఉన్న ఓట్లు కలిగిన పోలింగ్ కేంద్రాలలో ఐదుగురు పోలింగ్ అధికారులు ఉంటారని ఎన్నికల జోనల్ అధికారులు తెలిపారు. బుధవారం సాయంత్రానికి ఆయా పోలింగ్ కేంద్రాలకు ఈవీఎంలతో పోలింగ్ సిబ్బంది చేరుకున్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద గట్టి బందోబస్తు మండలంలోని పోలింగ్ కేంద్రాల వద్ద పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. 36 పోలింగ్ కేంద్రాలలో 60 మంది పోలీసులతో బందోబస్తు చేపడుతున్నట్లు ఎస్సై ఆర్ శేఖర్ తెలిపారు. రూట్ మొబైల్ టీం ,సీఐ ఆధ్వర్యంలో స్ట్రైకింగ్ ఫోర్స్ తోపాటు డీఎస్పీ స్థాయి అధికారి ఆధ్వర్యంలో స్పెషల్ ట్రైనింగ్ పోలీసులు బందోబస్తు నిర్వహిస్తున్నారని తెలిపారు. మండలంలో ఐదు మొబైల్ రూట్ లకు గాను ఒక్కొక్క మొబైల్ టీంకు ఆర్మీ స్పెషల్ ఫోర్స్ ఉంటారని ఎస్ఐ తెలిపారు. ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని ఆయన కోరారు.

# శాసనసభ ఎన్నికలకు సర్వం సిద్ధం - జిల్లా ఎన్నికల అధికారి జి రవి నాయక్

**మహబూబ్ నగర్ ,మేజర్ న్యూస్:** నేడు నిర్వహించనున్న శాసనసభ ఎన్నికల పోలింగ్ కు అన్ని ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ ,జిల్లా ఎన్నికల అధికారి జి .రవి నాయక్ తెలిపారు. బుధవారం ఆయన మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల లో ఏర్పాటుచేసిన మహబూబ్నగర్ అసెంబ్లీ నియోజకవర్గ డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ పోలింగ్ నిర్వహణ విషయమై పోలింగ్ సిబ్బందికి, పోలీస్ సిబ్బందికి శిక్షణ ఇచ్చామని, పోలింగ్ కేంద్రాలకు రండమెంజేషన్ ప్రకారం వారిని కేటాయించడం








జరిగిందని, పోలింగ్ సామాగ్రితో పాటు ,సెక్టార్ వారిగా పంపిణీ చేశామని, వారు పోలింగ్ కేంద్రాలకు వెళ్లేందుకు అవసరమైన వాహనాలను కూడా ఏర్పాటు చేశామని, సెక్టోరల్ అధికారుల ఆధ్వర్యంలో వారు సామాగ్రితో పోలింగ్ కేంద్రాలకు వెళ్లడం జరిగిందని తెలిపారు. పోలింగ్ సిబ్బంది ముందుగా పివో ,ఏపీవో సీటింగ్లతో పాటు ఓటింగ్ కంపార్ట్మెంట్ అన్ని చూసుకోవడం జరుగుతుందని, పోలింగ్ కేంద్రాలలో అన్ని సౌకర్యాలు చేశామని చెప్పారు. పట్టణ ప్రాంతాలలో ఓటర్ టర్న్ అవుట్ పెంచేందుకు అన్నీ చర్యలు చేపట్టామని, ఓటర్ సమాచార స్లిప్పులను 96.5 ఇవ్వడం జరిగిందని తెలిపారు. కొత్తగా లక్ష యాభై మూడు వేల ఓటర్ గుర్తింపు కార్డులు రాగా వాటినన్నింటిని నూతన ఓటర్లకు పంపిణీ చేశామని అన్నారు. పోలింగ్ రోజు ఓటు వేసేందుకు ఓటర్లు 12 రకాల డాక్యుమెంట్లలో ఏదో ఒకదాన్ని గుర్తింపుగా చూయించి ఓటు వేయాలని జిల్లాలోని అందరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఆయన కోరారు. జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ మాట్లాడారు. అంతకుముందు జిల్లా కలెక్టర్, ఎస్పీలు ఎన్నికల సాధారణ పరిశీలకులు సంజయ్ కుమార్ మిశ్రతో కలిసి పోలింగ్ సిబ్బందితో మాట్లాడుతూ ఎలాంటి ఇబ్బంది లేకుండా పోలింగ్ ను నిర్వహించాలని కోరారు .పోలింగ్ నిర్వహణలో పూర్తి జాగ్రత్తలు పాటించాల్సిందిగా వారు పునరుద్ఘాటించారు.

# ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకుందాం

## - నేడు నియోజకవర్గంలో 2,37,938 మంది ఓటు హక్కును వినియోగించనున్నారు

## - వివి ప్యాట్ల పంపిణీ కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్



**అల్లంపూర్ మేజర్ న్యూస్:** నేడు నియోజకవర్గంలోని 290 పోలీస్ స్టేషన్లలో ఎన్నికల ప్రారంభం కానున్నాయి. నియోజకవర్గం లోని ఏడు మండలాలలో ఉదయం ఏడు గంటలకు ఆయా పోలింగ్ స్టేషన్లో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించు కోవడం జరుగుతుంది. నియోజకవర్గంలోని మొత్తం ఓటర్లు 2,37, 938 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకుంటున్నారు. వాటిలో పురుషులు 1,17,850 మంది ఓటర్లు, మహిళలు 1,20,081 మంది ఓటు హక్కును వినియోగించుకోవడం జరుగుతుంది. నియోజకవర్గంలోని ఆయా పార్టీలకు సంబంధించిన 13 మంది అభ్యర్థుల భవిష్యత్తు నేడు ఆయా పోలింగ్ బూతులలో వేసే ఓటర్ల నాడిబట్టి ఈనెల మూడవ తేదీ తెలియనుంది. నియోజకవర్గంలోని 290 పోలింగ్ స్టేషన్లో నూట నలభై నాలుగు సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఈ ఎన్నికలలో 1450 మంది పోలింగ్ స్టేషన్ సిబ్బంది విధులకు హాజరు కానున్నట్లు అధికారులు తెలిపారు. బుధవారం రోజు అల్లంపూర్ నియోజకవర్గం లో ఎన్నికలు నేడు జరగనున్న సందర్భంగా సామరస్యంగా ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ఎన్నికల సిబ్బందికి ఆదేశించారు. నియోజకవర్గపు సెక్టోరియల్ అధికారులకు పిఓ, ఏపీఓలకు రూట్లవారీగా సి యు బి యు వివి ప్యాటులు






పంపిణీ కేంద్రాన్ని కలెక్టర్ బుధవారం రోజు పరిశీలించారు. ఈవీఎం బాక్సులు వివి ప్యాట్ పంపిణీ కేంద్రంలో రూటు నెంబర్ 10 ,30 సెక్టోరియల్ అధికారులను వారికి ఇచ్చిన ఎన్నికల కిట్టుల గురించి కలెక్టర్ ఆరా తీశారు. అల్లంపూర్ ఆర్వో చంద్రకళతో కలిసి సిబ్బందికి ఏర్పాటుచేసిన భోజనశాలను సందర్శించారు పోలింగ్ స్టేషన్లలో మైక్రో అబ్జర్వర్ల గురించి అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా మార్కెట్ యార్డులోని కమిష నింగ్ హాల్లో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ కేంద్రాన్ని సందర్శించారు. ఆర్ఓడి చంద్రకళ ఆధ్వర్యంలో 31 రూటు సెక్టార్లవారీగా సియుబియువి పేట్ పోలింగ్ కిట్లు ఆర్టీసీ బస్సుల్లో పోలీసు భద్రత మధ్య పంపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిఎస్పి వెంకటేశ్వర్లు ఏ ఎస్ పి రవి, అల్లంపూర్ ఎస్సైలు ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రంలో భద్రత ఏర్పాట్లను పరిశీలించారు. ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రంలో ఆర్ఓడి చంద్రకళ ఎస్డిసి సుబ్రహ్మణ్యం, డిఏఓ మదన్మోహన్ గౌడ్ ఎన్నికల డిటి వేణుగోపాల్ రెడ్డి, అల్లంపూర్ తాసిల్దార్ మంజుల మైక్రో అబ్జర్వర్ల నోడల్ ఆఫీసర్ అయ్యప్ప రెడ్డి వివిధ పిఎస్ల ఎస్ఓ,పిఓ ఏపీవో రిజర్వుడ్ స్టాఫ్ పోలీసులు సిఆర్పిఎఫ్ బలగాలు తదితరులు ఉన్నారు. మండలాల వైజుగా ఓటర్లు... నియోజకవర్గంలోని ఏడు మండలాలలో ఉన్న మహిళలు పురుషులు పోలింగ్ బూతులను ఎన్నికల అధికారులు ప్రకటించడం జరిగింది. ఇటిక్యాల మండలంలోని 40 పోలింగ్ స్టేషన్లో ఉండగా అందులో మహిళలు ఓట్లు 20613, పురుషుల ఓట్లు 20756, ఇతరుల ఓట్లు ఒకటి ,మొత్తం ఓట్లు 41370 ఉన్నాయి. ఐజ మండలంలోని 80 పోలింగ్ బూతులు ఉండగా, అందులో మహిళలు 33,358, పురుషులు 33,958, ఇతరులు మూడు మొత్తం ఓటర్లు 67,319 ఉన్నాయి. వడ్డేపల్లి మండలంలోని పోలింగ్ బూతులు 30 ,మహిళా ఓటర్లు 13374, పురుషులు 13580 ఇతరులు ఒకటి మొత్తం ఓటర్లు 26,955 ఉన్నాయి. రాజోలి మండలంలోని 33 పోలింగ్ బూతులు, మహిళ ఓటర్లు 13741, పురుషుల ఓట్లు 13844, మొత్తం ఓటర్ల సంఖ్య 27,585, మానవపాడు మండలంలోని 34 కూలింగ్ బూతులు మహిళ ఓట్ల సంఖ్య 12,528, పురుషుల ఓట్లు, 13011, మొత్తం ఓటర్ల సంఖ్య 25539 ఉన్నాయి. ఉండవెల్లి మండలంలోని 29 పోలింగ్ బూతులు ఉండగా, మహిళలు ఓట్లు 10939, పురుషుల ఓట్లు 11039, ఇతరులు ఒకటి, మొత్తం ఓటర్ల సంఖ్య 22249 ఉన్నాయి. అల్లంపూర్ మండలంలోని 35 పోలింగ్ బూతులు ఉండగా మహిళ ఓటర్ల సంఖ్య 13297, పురుషుల ఓటర్ల సంఖ్య 13627, ఇతరుల ఒకటి, మొత్తం ఓటర్ల సంఖ్య 26,921 ఉన్నాయి. నియోజకవర్గంలోని మొత్తం పోలింగ్ బూతులు 290 ఉండగా అందులో మొత్తం మహిళ ఓటర్ల సంఖ్య 1,17,850, పురుషుల ఓటర్ల సంఖ్య 1,20,081, మొత్తం నియోజకవర్గంలోని ఓటర్ల సంఖ్య రెండు లక్షల 37,938, ఉన్నాయని ఎన్నికల అధికారులు తెలిపారు.

# బుక్ కీపర్లు ఆశావర్కర్లను భయపెడుతున్న బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే ఆల

## - అవినీతి సొమ్ముతో ప్రలోభాలకు తెరలేపుతున్న వ్యక్తి

## - ఎన్నికల కమిషన్‌కు కాంగ్రెస్ పార్టీ నేత రాచాల యుగంధర్ గౌడ్ విజ్ఞప్తి




**కొత్తకోట మేజర్ న్యూస్ :** దేవరకద్ర నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆల వెంకటేశ్వర రెడ్డి ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా బుధవారం ఆశా వర్కర్లను, బుక్ కీపర్లను ఫామ్ హౌస్ కి పిలిపించుకొని తనకే ఓట్లేయించాలని తీవ్ర భయభ్రాంతులకు గురిచేస్తున్నాడని కాంగ్రెస్ పార్టీ నేత రాచాల యుగంధర్ గౌడ్ ఆరోపించారు. బుధవారం కొత్తకోటలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పదేళ్లుగా అవినీతి అక్రమాలతో సంపాదించిన పాపిష్టి సొమ్ముతో ప్రలోభపెట్టి ఎలాగైనా గెలవాలన్న లక్ష్యంతో ఎమ్మెల్యే ఆల అక్రమాలు చేస్తున్నాడని అన్నారు. ప్రతిపక్షాల కదలికలపై డేగ కన్ను వేసే ఎన్నికల అధికారులకు అధికార పార్టీ అభ్యర్థి చేసే అక్రమాలు కనబడట్లేదా ని హెచ్చరించారు. వీటిపై కేంద్ర ఎన్నికల కమిషన్ దృష్టి సారించి నిష్పక్షపాతంగా ఎన్నికలు జరపాలని అప్పుడే ప్రజాస్వామ్యం విజయం సాధిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గిన్నె శ్రీనివాస్ రెడ్డి, మునగారి కృష్ణ, అంజన్న యాదవ్, సంద వెంకటేష్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# కసిరెడ్డి గెలుపు కోసం ప్రత్యేక పూజలు చేసిన ఆశాదీప్ రెడ్డి



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి గెలుపు కోసం ఆ పార్టీ యువ నాయకులు కాయితి ఆశాదీప్ రెడ్డి బుధవారం మండలంలోని తాంద్ర గ్రామంలోని హనుమాన్ దేవాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశాదీప్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాల ప్రజలకు అభివృద్ధి జరుగుతుందన్నారు, కసిరెడ్డి గెలుపు ఈ ప్రాంత అభివృద్ధి కి మలుపు అని ఆశాదీప్ రెడ్డి స్పష్టం చేశారు, ప్రజలంతా చేతి గుర్తుకు ఓటు వేసి కసిరెడ్డి నారాయణరెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు ఉన్నారు.

# మాడ్గుల మండలంలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌కు ఏర్పాట్లు పూర్తి

**-మండల వ్యాప్తంగా మొత్తం 50 పోలింగ్‌బూత్‌ల్లో ఒక్కో బూత్‌కు 5మంది చొప్పున 250మంది సిబ్బంది కేటాయింపు : ఎన్నికల సహాయ రిటర్నింగ్ అధికారి /తహసీల్దార్ నిరంజన్‌రావు -పోలింగ్ ప్రశాంతంగా జరిగేందుకు పోలీసుశాఖ పకడ్బందీ చర్యలు : సి.ఐ. రాజశేఖర్**







మాడ్గుల, మేజర్‌న్యూస్ (నవంబర్ 29): మాడ్గుల మండలంలో 43879 మంది ఓటర్లు అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌లో తమ ఓటుహక్కును వినియోగించుకునేందుకు అధికారులు పూర్తి ఏర్పాట్లుగావించారు. ఈ సందర్భంగా మండల వ్యాప్తంగా 50 పోలింగ్ బూత్‌లను ఏర్పాటుచేసి ఒక్కో పోలింగ్ బూత్‌కు ఒక ప్రిసైడింగ్ అధికారి, మరో సహాయ ప్రిసైడింగ్ అధికారితో పాటు ఒక మైక్రో అబ్జర్వర్, ఇద్దరు భద్రతా సిబ్బంది చొప్పున మొత్తంగా 250మందిని కేటాయించినట్లు మాడ్గుల తహసీల్దార్, ఎన్నికల సహాయ రిటర్నింగ్ అధికారి కె. నిరంజన్‌రావు తెలిపారు. ఇప్పటికే మండలంలోని అన్ని పోలింగ్ కేంద్రాలకు ఎన్నికల సామాగ్రితో పాటు సిబ్బంది చేరుకోవడం జరిగిందని, ప్రజలంతా ఉదయం 7గంటల నుండి సాయంత్రం 5గంటల లోపు పోలింగ్ బూత్‌లలో తమ ఓటుహక్కును వినియోగించుకోవాలని ఆయన పేర్కొన్నారు. అదే విధంగా మండలంలో సమస్యాత్మక గ్రామాలుగా గుర్తించిన 7 గ్రామాలలో ఒక అడిషనల్ ఎస్.పి, మరో డిఎస్‌పి పర్యవేక్షణలో ఒడిస్సా రాష్ట్రం నుండి వచ్చిన 50మంది అధికారులతో పాటు 70మంది ఆర్మ్‌డ్ రిజర్వ్ పోలీసు బలగాలతో భద్రతా ఏర్పాట్లుచేయడం జరిగిందని మాడ్గుల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జి. రాజశేఖర్ తెలిపారు. అదే విధంగా మండలవ్యాప్తంగా ప్రజలు తమ ఓటుహక్కును ప్రశాంత వాతావరణంలో వినియోగించుకునేందుకు నలుగురు సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు, 6మంది సబ్ ఇన్‌స్పెక్టర్లు, 100మంది సివిల్ పోలీసులతో పాటు స్థానిక పోలీసులతో పకడ్బందీ ఏర్పాట్లుగావించినట్లు ఆయన వివరించారు. ఈ సందర్భంగా 50 పోలింగ్ బూత్‌లను 4 క్లస్టర్‌లుగా ఏర్పాటుచేసి ప్రత్యేక నిఘాతో భద్రతా చర్యలు చేపడుతున్నట్లు ఆయన వెల్లడించారు. ప్రజలంతా ఎలాంటి అపోహలకు గురి కాకుండ ప్రశాంత వాతావరణంలో, నిర్భయంగా తమ ఓటుహక్కును వినియోగిం చుకోవాలని ఈ సందర్భంగా ఎన్నికల సహాయ రిటర్నింగ్ అధికారి నిరంజన్‌రావు, పోలీసు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్‌లు కోరారు.

# నాగిల్లలో విద్యుద్ఘాతానికి కిరాణషాపు దగ్ధం

**ప్రమాదంలో కాలి బూడిదైన రూ.2లక్షల విలువైన వస్తు సామాగ్రి**



మాడ్గుల, మేజర్‌న్యూస్ (నవంబర్ 29): మాడ్గుల మండలం నాగిల్ల గ్రామానికి చెందిన వడ్డెమోని కుమార్ అనే దళిత యువకుడికి చెందిన కిరాణషాపులో బుధవారం వసాయంత్రం విద్యుద్ఘాతం సంభవించి సుమారు 2లక్షల రూపాయల విలువైన వస్తు సామాగ్రి దగ్ధమైనట్లు బిఆర్ఎస్ గ్రామకమిటి అధ్యక్షులు సురమల్ల చెన్నయ్య, గ్రామస్థులు తెలిపారు. నిరుపేద కుటుంబానికి చెందిన కుమార్ కుటుంబపోషణకు ప్రైవేటు వ్యక్తుల వద్ద అప్పులు తెచ్చి కిరాణషాపును నిర్వహించుకొంటుండగా అనుకొని విధంగా షార్ట్‌సర్క్యూట్‌కు గురవ్వడం పట్ల గ్రామస్థులంతా విచారం వ్యక్తం చేస్తున్నారు. కాగా విద్యుద్ఘాతం సంభవించే సమయంలో కుమార్ మాల్ పట్టణంలో కిరాణసామాన్ల కొనుగోలు నిమిత్తం వెళ్ళగా అనుకోని విధంగా ప్రమాదం చోటుచేసుకొని కిరాణషాపులోని ఫ్రిడ్జ్, ఫ్యాన్‌తో పాటు ఇతర కిరాణసామాగ్రి కాలి బూడిదైనట్లు గ్రామస్థులు వివరించారు. ఈమేరకు విద్యుద్ఘాతానికి గురై షాపులోని వస్తు సామాగ్రిని నష్టపోయిన వడ్డేమోని కుమార్‌ను విద్యుత్‌శాఖపరంగా ఆదుకోవాలని బిఆర్ఎస్ గ్రామకమిటి అధ్యక్షులు సురమల్ల చెన్నయ్య, గ్రామస్థులు కోరారు.

# వైభవంగా అయ్యప్ప మహా పడిపూజ



కందుకూర్, మేజర్‌న్యూస్ (నవంబర్ 29): కందుకూరు మండల కేంద్రంలో అయ్యప్ప మహా పడిపూజ బుధవారం వైభవంగా నిర్వహించారు. కేశవ గురుస్వామి అమృత హస్తాలతో కుమార్ గురుస్వామి ఆధ్వర్యంలో మీగడ చెన్నకేశవ ముదిరాజ్ గురుస్వామి 18వ మహా పడిపూజ లో భాగంగా అయ్యప్ప స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. స్వామి 18 మెట్ల పూలమాలలతో అలంకరించి అయ్యప్ప, గణపతి, కుమారస్వామి విగ్రహాలను ప్రతిష్టించి పూజలు చేశారు. స్వాములు శరణు ఘోషల మధ్య భజనలు, కీర్తనలు పాడుతూ ప్రత్యేక పడిపూజ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ అభ్యర్థి కిచ్చెన్న గారి లక్ష్మారెడ్డి,ఏనుగు జంగారెడ్డి లు అయ్యప్ప ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు గురు స్వాములు పంతల శ్రీనివాస్ గురు స్వామి సురేందర్ రెడ్డి మీగడ రవీందర్ కే ప్రభాకర్ సాయి కిరణ్ మహేందర్ జంగయ్య కే బాబు గౌడ్ దేవేందర్ ప్రజా ప్రతినిధులు నాయకులు, వివిధ ప్రాంతాల నుండి అయ్యప్ప స్వాములు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# ఆధ్యాత్మికం ..ఓ శాంతి యజ్ఞం - అయ్యప్పస్వామి ఆలయంలో జర్నలిస్ట్ కె.పి పూజలు







నందిగామ, మేజర్‌న్యూస్ (నవంబర్ 29): కులమేదైనా, మతమేదైనా, ఏ సంప్రదాయంలో చేసినా ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఒక శాంతి యజ్ఞం లాంటివని జయభేరీ ఛానెల్ అధినేత ఎం.డి ఖాజాపాషా అన్నారు. కొత్తూర్ అయ్యప్పస్వామి ఆలయాన్ని బుధవారం ఆయన సందర్శించి అయ్యప్పమాలధారణ భక్తులకు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. అంతకుముందు అయ్యప్పస్వామి ఆలయంలో పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆధ్యాత్మిక కార్యక్రమాలలో ఎన్నో ఆరోగ్య సూత్రాలు దాగి ఉన్నాయని, అలాగే ఆధ్యాత్మిక చింతన పడితే తప్పులకు దుర్మార్గాలకు దూరంగా ఉండడం ఫలితంగా శాంతి స్థాపన జరుగుతుందని ఆయన వెల్లడించారు. హిందూ దైవాలైనా, అల్లా అయినా, క్రీస్తు అయినా ఎదుటి మనిషికి సాయం చేయాలని, సమాజం కోసం పాటుపడాలని, శాంతి మార్గంలో నడవాలని చెపుతాయని కె.పి అన్నారు. మతాల పేరిట ఒకరినొకరు దూషించుకోకుండా ఒకరి మతాలను వేరొకరు గౌరవించుకుంటూ ముందుకు సాగితే కులాల మధ్య, మతాల మధ్య సమభావన ఏర్పడుతుందని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో అయ్యప్ప మాలధారణ భక్తులు వాయిలాల హరిజీవన్, బంటారం దర్శన్‌గౌడ్, జంగయ్య గౌడ్, వడ్ల రమేష్, చించోటి కృష్ణ , కావలి ప్రభాకర్, భాస్కర్, నిరంజన్ గౌడ్ తదితరులు జర్నలిస్ట్ ఖాజాపాషను శాలువాలతో సత్కరించి అయ్యప్ప ప్రసాదం అందజేశారు.

# ప్రశాంత వాతావరణంలో పోలింగ్ నిర్వహించాలి

★ జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ సి.నారాయణరెడ్డి



మ్లాడుతున్న జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి

పరిగి మేజర్ న్యూస్ (నవంబర్ 29): ప్రశాంత వాతావరణంలో పోలింగ్ నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ సి.నారాయణరెడ్డి పోలింగ్ అధికారులకు సూచించారు. బుధవారం పరిగి మినీ స్టేడియంలో ఏర్పాటుచేసిన ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా పోలింగ్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ... పోలింగ్ విధులను నిర్వహించే అధికారులందరూ సమిష్టిగా పనిచేసే పోలింగ్‌ను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. పోలింగ్ సామాగ్రిని తీసుకెళ్లిన వెంటనే తమ పోలింగ్ కేంద్రాల్లో అన్ని సౌకర్యాలను సమకూర్చుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఏవైనా సమస్యలు ఉంటే నోడల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవాలని ఆయన తెలిపారు. పోలింగ్ రోజున సిబ్బంది ఉదయం ఐదు గంటలకు కేంద్రాల్లో ఉండాలని తెలిపారు. ఉదయం 5-30 గంటలకు మాక్ పోలింగ్ కచ్చితంగా నిర్వహించాల ని కలెక్టర్ తెలిపారు. మాక్ అనంతరం సిఆర్సి చేసి, వి ప్యాట్‌ల నుండి స్లిప్పులను తొలగించి మాక్ పోలింగ్ సర్టిఫికేటు ఇవ్వాలని కలెక్టర్ తెలిపారు. ఉదయం ఏడు గంటలకు తప్పనిసరిగా పోలింగ్‌ను మొదలు పెట్టాలని కలెక్టర్ తెలిపారు. పోలింగ్ క్రమంలో రెండు గంటలకు ఒకసారి చొప్పున కచ్చితమైన రిపోర్టును ఇవ్వాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఎటువంటి తప్పిదాలు జరగకుండా ఏమైనా సమస్యలు ఉంటే సెక్టోరల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకో వాలని


పోలింగ్ సామాగ్రి తీసుకెళ్లడానికి హాజరైన పోలింగ్ అధికారులు



కలెక్టర్ సూచించారు. రీపోలింగ్ కు ఆస్కారం లేకుండా సమన్వయంతో విధులు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. పోలింగ్ ప్రక్రియలు ఏవైనా సందేహాలు ఉంటే ఎన్నికల కమిషన్ ఇచ్చిన హ్యాండ్ బుక్ ను చదువుకుంటూ పనిచేయాలన్నారు. ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న వివిధ శాఖలు కూడా అప్రమత్తంతో విధులు నిర్వర్తించాలని కలెక్టర్ తెలిపారు. పోలింగ్ సామాగ్రి పంపిణీ ప్రక్రియను సాధారణ ఎన్నికల పరిశీలకులు సుధాకర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పరిగి రిటర్నింగ్ అధికారి విజయ కుమారి, డివైఎస్ఓ హనుమంతరావు, ఎస్సీ కార్పొరేషన్ ఇడి బాబు మోజెస్ తదితరులు పాల్గొన్నారు.

# ఆమనగల్లులో పోలింగ్‌కు సర్వం సిద్ధం



ఆమనగల్లు మేజర్ న్యూస్ నవంబర్ 29 ఆమనగల్లు మండలంలో శాసనసభ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు అధికారులు పూర్తి చేశారు. ఎన్నికల నిర్వహణ కోసం ఎన్నికల సిబ్బంది బుధవారం సాయంత్రం పోలింగ్ కేంద్రాలకు పోలీస్ భద్రత మధ్య ఈవీఎంలతో చేరుకున్నారు. గురువారం ఉదయం 7 గంటల నుండి ప్రారంభమయ్యే ఎన్నికల కోసం అధికారులు సిబ్బంది తమ తమ ఏర్పాట్లను పూర్తి చేశారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణ కోసం పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ప్రతి ఒక్కరు నిర్భయంగా పోలింగ్ కేంద్రాలకు చేరుకొని స్వేచ్ఛాయుత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని అధికారులు కోరారు. ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని విటాయిపల్లి పాఠశాలలో ఆమనగల్లు ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన సఖి మహిళా పోలింగ్ కేంద్రాలను కమిషనర్ శ్యాంసుందర్ పరిశీలించారు. కేంద్రాలలో మహిళలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆయన వివరించారు.



# పాలిటెక్నిక్ విద్యార్థి ఆత్మహత్య


మృతి చెందిన రాజు
(ఫైల్ ఫోటో)

వికారాబాద్ రూరల్,మేజర్ న్యూస్ (నవంబర్ 29): ఓ విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న సంఘటన వికారాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. వివరాలలోకి వెళితే... హైదరాబాద్‌లోని మియాపూర్‌కు చెందిన రాజు(20) వికారాబాద్‌లోని కొంపల్లి లో గల పాలిటెక్నికల్ కళాశాలలో ఎలక్ట్రానిక్ కమ్యునికేషన్ మూడవ సంవత్సరం చదువుతున్నాడు. గురువారం ఎన్నికల విధులు నిర్వహించేందుకు కళాశాల అద్యాపకులు పోలింగ్ కేంద్రాలకు వెళ్లారు. కాగ కొంత మంది కళాశాల విద్యార్థులు కూడా వరుసగా మూడు రోజులు సెలవులు రావడంతో తమ తమ నివాసాలకు వెళ్లారు. రాజు గురువారం కళాశాలలో ఎవ్వరు లేని సమయంలో వంట గదిలోని ఫాన్‌కు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. వంట గదిలో చూసిన గమనించిన అద్యాపకులు కళాశాల ప్రధానోపాధ్యాయుల కు సమాచారం ఇవ్వగా అతను స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీస్‌లు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని వికారాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. రాజు ఆత్మహత్య చేసుకోవడానికి గల కారణాలను సేకరిస్తున్నారు. ఈ మేరకు పోలీస్‌లు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# ఓటు వేయడానికి వెళుతూ అనంత లోకాలకు



పూడూరు మేజర్ న్యూస్ (నవంబర్ 29): ఓటు హక్కును వినియోగించుకోవడానికి హైదరాబాద్ నుండి తమ సొంత గ్రామానికి వస్తుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొని ఓ మహిళ దుర్మరణం చెందిన సంఘటన వికారాబాద్ జిల్లా పూడూరు మండల పరిధిలోని రాకంచెర్ల గ్రామ సమీపంలో చోటుచేసుకుంది. ఎస్ఐ గిరి తెలిపిన వివరాల ప్రకారం... పద్మమ్మ (48) గ్రామం పోలేపల్లి మండలం కొడంగల్‌కు చెందిన వారిగా గుర్తించారు. బైకును గుర్తు తెలియని వాహనం ఢీ కొనడంతో తీవ్ర గాయాలపాలై రక్తపు మడుగులో కొట్టుమిట్టాడుతుంటే స్థానికులు సహాయంతో పరిగి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. డాక్టర్లు ప్రథమ చికిత్స అందించిన అనంతరం మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ తరలిస్తుండగా మార్గమధ్యంలో చనిపోయినట్లు తెలిపారు. ఈ విషయమై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# బీఆర్ఎస్ నాయకుడు చందుపట్ల ధర్మారెడ్డి కారు ధ్వంసం

## మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి అనుచరుల పనేనన్న ధర్మారెడ్డి పోలీసులకు ఫిర్యాదు



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న ధర్మారెడ్డి

ఘట్‌కేసర్, మేజర్‌న్యూస్(నవంబర్, 29): మండలంలోని ఎదులాబాద్‌కు చెందిన ఎఫ్ఎస్‌సిఎస్ డైరక్టర్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు చందుపట్ల ధర్మారెడ్డి కారును మంగళవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. తన ఇంటి ఆవరణలో పార్కింగ్ చేసిన ఉంచిన కారు వెనక, ముందు వైపు అద్దాలను రాళ్లతో కొట్టి పగులగొట్టారు. మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి అనుచరుల పనేనని ఈ మేరకు పోలీసులకు బుధవారం ఆయన ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఘట్‌కేసర్ పట్టణంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ బీఆర్ఎస్ అభ్యర్థి చామకూర మల్లారెడ్డి ఎమ్మెల్యేగా నియోజకవర్గ అభివృద్ధి, చేసిన సేవలు గుర్తించిన ప్రజలు మరోసారి గెలిపించుకునేందుకు సిద్ధం కావడంతో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం ఇటీవల బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరిన మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, ఆయన అనుచరులు జీర్ణించుకోలేకపోతున్నార ని దీని కారణంగా మల్లారెడ్డి గెలుపు కోసం కృషి చేస్తున్న తనను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని అన్నారు. దమ్ముంటే ఎదురుగా వచ్చి ఢీకొనాలి తప్ప దొంగచాటుగా దెబ్బకొట్టడం పిరికిపంద చర్యయని అన్నారు. తనకు మాజీ ఎమ్మెల్యే, అతడి అనుచరుల నుండి ప్రాణహాని ఉందని రక్షణ కల్పించాలన్నారు. ఎమ్మెల్యేగా పని చేసిన సుధీర్‌రెడ్డి నియోజకవర్గానికి చేసిందేమి లేదని, పార్టీ మారి బీఆర్ఎస్‌పై, అభ్యర్థిపై అవాకులు చవాకులు పేల్చడం సరికాదన్నారు. బీఆర్ఎస్ పార్టీ అధినేత, సీఎం కేసీఆర్ సుధీర్‌రెడ్డిని ఎమ్మెల్యేగా, ఆయన కొడుకును జడ్పీ చైర్మన్‌గా చేసి ఆదరించారని, పార్టీమారి అడ్డగోలుగా మాట్లాడుతున్నాడని, జడ్పీ చైర్మన్ పదవికి రాజీనామా చేయడంతో పాటు గన్‌మెన్‌లను వదులుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## కాంగ్రెస్ అభ్యర్థి విజయం సాధించాలని

# ఆలయంలో దర్గాలో ప్రత్యేక పూజలు



ఆమనగల్లు మేజర్ న్యూస్ నవంబర్ 29 కల్వకుర్తి కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి భారీ మెజార్టీతో విజయం సాధించాలని కోరుతూ బుధవారం ఆమనగల్లు మండలంలోని మేడిగడ్డ తాండా ఆంజనేయ స్వామి ఆలయంలో ఎంపీపీ అనిత, ఉప సర్పంచ్ మల్లేష్ నాయక్, వార్డు సభ్యులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయంలో భోగ్ బండార్ కార్యక్రమాన్ని నిర్వహించి 101 కొబ్బరికాయలు కొట్టి విజయం సాధించాలని ప్రత్యేక పూజలు చేశారు. అదేవిధంగా ఆమనగల్లు పట్టణంలో ముస్లిం మైనార్టీ నాయకులు కసిరెడ్డి నారాయణరెడ్డి విజయం కోసం స్థానిక జలాలుద్దీన్ దర్గాలో పాతియాలు, దువా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమాలలో మేడిగడ్డలో వార్డు సభ్యులు రవీందర్ నాయక్ తావూరియా సూర్య కృాఎష్ణ హరిలాల్ విజయ రాథోడ్ భాస్కర్ పత్యా చంద్రు పాండు సీతు ఆమనగల్లు లో మైనార్టీ నాయకులు అబ్దుల్ ఖాదర్ గౌస్ మోయినుద్దీన్ ఖాదర్ ఖాద్రి అబ్దుల్ రహీం మహబూబ్ అలీ అబ్దుల్ కరీం బాబా రఫీ జహంగీర్ మెకానిక్ బాబా తదితరులు పాల్గొన్నారు.



## ప్రచారంలో పాల్గొన్న ఉపాధ్యాయుడు సస్పెన్షన్

### - ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఉదయ్ కుమార్

**ఉప్పునుంతల మేజర్ న్యూస్ :** అచ్చంపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయుడునీ విధుల నుండి సస్పెన్షన్ ఉత్తర్వులు జారి చేసిన జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి ఉదయ్ కుమార్ ఉప్పునుంతల మండలం పులియా నాయక్ తండ ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఎస్జీటీ ఉపాధ్యాయుడు కే రాజును విధుల నుండి సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

## సౌత్‌జోన్ పోటీలకు పయనమైన పియు యోగా జట్లు



**మహబూబ్నగర్ పియు మేజర్‌న్యూస్:** ఆల్ ఇండియా సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ యోగా పోటీలకు పాలమూరు విశ్వవిద్యాలయం నుండి స్త్రీ, పురుషుల జట్లు బుధవారం నాడు పయన మయ్యాయని పియు పిడి శ్రీనివాస్ ఓ ప్రకటనలో తెలిపారు. సౌత్ జోన్ పోటీలు తమిళనాడులోని అన్నా యూనివర్సిటీలో క్రీడా పోటీలు డిసెంబర్ 1 నుండి 4 వరకు నిర్వహిస్తారు. క్రీడాకారులకు పాలమూరు విశ్వవిద్యాలయ విసి ప్రొఫెసర్ లక్ష్మీకాంత్ రాథోడ్, రిజిస్ట్రార్ గిరిజ మంగతాయారు, అకాడమిక్ ఆడిట్ సెల్ డైరెక్టర్ ప్రొఫెసర్ డి మధుసూదన్ రెడ్డి అభినందనలు తెలిపారు. క్రీడాకారులకు ట్రాక్స్ సూట్, యూనిఫామ్‌ను అందజేశామని యూనివర్సిటీ పీడీ డాక్టర్ వై శ్రీనివాసులు తెలిపారు.

## పటిష్ట బందోబస్తు ఏర్పాటు

### - పోలింగ్ కేంద్రాల వద్ద ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు తగు చర్యలు



**మానవపాడు మేజర్ న్యూస్:** గురువారం జరగబోయే అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో పోలింగ్ కేంద్రాల వద్ద ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పోలీసు యంత్రాంగం పటిష్ట బందోబస్తును ఏర్పాటును చేసింది.రేపు ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ జరుగుతుందని ప్రజలు వచ్చి స్వేచ్ఛ గా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని అధికారులు తెలిపారు.ఓటు వేసేందుకు వచ్చే ఓటర్లకు పోలింగ్ కేంద్రాల వద్ద ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని సౌకర్యాలను అధికారులు ఏర్పాట్లు చేశారు. ప్రజలు ఏలాంటి ప్రలోభాలకు లొంగకుండా రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును వినియోగించుకోవాలని అధికారులు తెలిపారు.మండల కేంద్రంలో జడ్పీ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలకు పోలింగ్ అధికారులు చేరుకున్నట్లు ఎంపీడీఓ రమణారావు తెలిపారు.

## ఇటిక్యాల మండలంలో 49 పోలింగ్ కేంద్రాలు

**ఇటిక్యాల మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా తెలంగాణ వ్యాప్తంగా నేడు జరగనున్న ఎన్నికల పోలింగ్‌కు అధికారులు ఏర్పాట్లు పూర్తిచేసరు. జిల్లాల్లో ఎన్నికల సామగ్రి పంపిణీ ప్రక్రియను పూర్తి చేశారు. డీఆర్‌సీ కేంద్రాలకు పోలింగ్ సిబ్బంది చేరుకుంటున్నారు. ఈవీఎంలు, ఇతర సామగ్రిని అధికారులు వారికి అందజేసరు. పోలింగ్ సిబ్బంది బుధవారం సాయంత్రం లోపు కేంద్రాలకు చేరుకోనున్నారు. పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్‌కు ఏర్పాట్లు చేశారు. గురువారం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ జరగనుంది.ఇటిక్యాల మరియు ఎర్రవల్లి ఉమ్మడి మండలాల్లో మొత్తం 49 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఇటిక్యాల, ఎర్రవల్లి ఉమ్మడి మండలాల్లో 22 పోలింగ్ కేంద్రాలను సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలుగా గుర్తించడం జరిగింది.ఉమ్మడి ఇటిక్యాల అండ్ ఎర్రవల్లి మండలంలో మహిళలు 20,756 పురుషులు 20,613 మొత్తం 41,370 మంది ఓటర్లుఉన్నారు. జోగులాంబ గద్వాల్ జిల్లా అలంపూర్ నియోజకవర్గంలో మహిళల కోసం మోడల్ పోలింగ్ కేంద్రం ఎర్రవల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల పోలింగ్ బూత్ నెంబర్ 15 లో ఏర్పాటు చేశారు.

## వనపర్తి సెగ్మెంట్ లో అసెంబ్లీ

# ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధం

### - 296 పోలింగ్ కేంద్రాలు - 28 రూట్ల వారీగా ఎన్నికల సామాగ్రి డిస్ట్రిబ్యూషన్

### - భద్రతా దళాలతో తరలి వెళ్లిన ఎన్నికల సిబ్బంది - జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నంద లాల్ పవార్









**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్:** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా గురువారం వనపర్తి నియోజకవర్గంలో జరిగే పోలింగ్ ప్రక్రియకు అన్ని ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నంద లాల్ పవార్ చెప్పారు. బుధవారం ఎన్నికల ఏర్పాట్ల పై చిట్యాల మార్కెట్ గోదాంలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో మీడియా ప్రతినిధులతో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి మాట్లాడుతూ వనపర్తి నియోజకవర్గంలో 296 పోలింగ్ కేంద్రాల్లో గురువారం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ నిర్వహించే విధంగా పోలింగ్ సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 296 పోలింగ్ స్టేషన్ లకు 28 రూట్ లు 14 కౌంటర్ లు ఏర్పాటు చేసి ఈ రోజు డిస్ట్రిబ్యూషన్ సెంటర్ లో ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా ఎన్నికల నిబంధనల ప్రకారం అన్ని మెటీరియల్, ఈవీయం లు తీసుకొని భద్రతా దళాల కట్టుదిట్టమైన భద్రతా మధ్య రూట్ ల వారీగా పంపించడం జరిగిందన్నారు. ఎన్నికల సిబ్బంది ఎన్నికల నిబంధనలు తూచ తప్పకుండా పాటిస్తూ పారదర్శకంగా ఎన్నికలు నిరహించాలని ఆదేశిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. బుదవారం సాయంత్రం వరకు కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు చేరుకొని అక్కడ రేపటి ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసుకొని ఉదయాన్నే 5.30 గంటలకు మాక్ పోలింగ్ ప్రారంభించి అన్ని క్లియర్ చేసిన అనంతరం ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రశాంతంగా ప్రారంభించి పారదర్శకంగా ముగించాలని సూచించారు. నేటి ఎన్నికల్లో ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ తమ ఓటహక్కును వినియోగించుకోవాలని, ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా నిష్పక్షపాతంగా నచ్చిన వ్యక్తికీ ధైర్యంగా ఓటు వేయాలని మీడియా ముఖంగా ఆయన జిల్లా ప్రజలను కోరారు.

# జిల్లాలో 144 సెక్షన్ అమల్లో ఉంది

### - ప్రశాంత వాతావరణంలో ప్రతి ఒక్కరూ ఎన్నికలు సద్వినియోగం చేసుకోవాలి

### - జిల్లా ఎస్.పి గైక్వాడ్ వైభవ్ రఘునాధ్



**నాగర్‌కర్నూల్, మేజర్ న్యూస్ :** జనరల్ ఎలక్షన్ సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లా మొత్తం 144 సెక్షన్ అమలులో ఉన్నది. ప్రజలు గుంపులు గుంపులుగా 5 మంది కంటే ఎక్కువ ఉంటే వారి పైన చట్టరీత్య చర్య తీసుకోబడును. జిల్లా ఎస్పీ జిల్లా ప్రజలకు ఒక ప్రకటన ద్వారా తెలిపారు. జిల్లాలో ఎక్కడైనా డబ్బు మద్యం ఉచిత కానుకల ద్వారా ఓటర్లను ప్రలోబాలకు గురు చేస్తే వారి పైన చట్ట రీత్యా చర్య తీసుకోబడును. ఓటర్లను ఎవరైనా బయ బ్రాంతులకు గురి చేసినట్లైతే వారి పైన చట్ట రీత్యా చర్య తీసుకుంటామనిఅన్నారు. పోలింగ్ కేంద్రాలకు ఓటర్లను ఉచిత రవాణా నిషేధించడం అయినది. ఎన్నికల నియమావళి ప్రకారం పోలింగ్ కి 48 గంటల ముందు రాజకీయ పార్టీలు ఉద్దేశంతో కూడిన సందేశాలు , ఆడియో మెసేజ్ లు సోషల్ మీడియా ద్వారా పంపెవారిపై చట్ట పరమైన చర్యలు ఉంటాయి. పోలింగ్ కేంద్రానికి 200 మీటర్స్ అవతల మీ వాహనాలను పార్క్ చేయవలెను. వికలాంగులకు వీల్ చైర్ మాత్రమె అనుమతిచబడును. పోలింగ్ కేంద్రంలోకి మొబైల్ ఫోన్ ల అనుమతి నిషేదం. ప్రతి పోలింగ్ స్టేషన్ దగ్గర పోలీస్ వారు ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా కట్టు దిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయడం జరిగింది. అందరూ నిర్భయంగా స్వేచ్చగా తమ ఓటు హక్కును వినియోగించుకు నేందుకు దాదాపుగా 3000 మంది పోలీస్ బలగాలతో తగిన భద్రత ఏర్పాట్లు చేయడం జరిగింది. రాత్రి వేళలో అనవసరంగా గుంపులుగా తిరిగినట్లైతే వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటాంమన్నారు. ఓటింగ్ రోజు ఓటర్లకు భద్రత రీత్యా ఎలాంటి సమస్యలు ఎదురైన నాగర్ కర్నూల్ పోలీస్ కంట్రోల్ రూం నంబర్ 8712657709 మరియు డయల్ 100 కి కాల్ చేయగలరు.